# నవయుగ సూత్రధారులు

**(జ్వాలాకూల్ మహర్షుల వారి "ట్రీటైజ్ ఆన్ వైట్ మాజిక్" అనే గ్రంథరాజము నుండి రూల్ నెం 10 "ద న్యూ గ్రూప్ ఆఫ్ వరల్డ్ సర్వర్స్" యొక్క తెలుగు అనువాదము. ఇది అర్థం చేసుకోవడానికి కష్టమైనా సరే వదలకుండా కనీసం ఒక మహామంత్రములా 108 సార్లు చదివి అయినా సరే అవగాహన చేసుకుని తీరాలి. ఇదే గురుదేవుల గురుపౌర్ణమి విశేష సందేశము, ఆదేశము కూడా. దీనిని జిరాక్స్ తీయించి కనీసం 108 మంది చేత చదివించండి. ప్రతి శిష్యుడు నవయుగ సూత్రధారుడిగా మారడానికి గురుపరంపర వ్యవస్థ అందించిన దివ్యసందేశము గురుపౌర్ణమి కానుకగా మాస్టరుగారు మీకు అందిస్తున్నారు) - మీ మేధా. . .**

తరచుగా ఏ బాహ్యమైన వ్యవస్థా లేకుండా ఆంతరంగిక ఆత్మసంబంధాలు కలిగి పరిణామక్రమంలో, పరిణామక్రమానికి అనుగుణంగా పరస్పరం ఒకరికొకరు, ఇంటెగ్రేట్ చేసుకుంటూ, తెలిసిన వ్యక్తుల సమూహాలు, భూమి మీద అక్కడక్కడ తమ కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నాయి అన్నది మనందరికి తెలిసిన విషయమే.**పృథ్వి మీద నియంత్రణ చేసే ఒక పృథ్వీగ్రహ పరిపాలనా వ్యవస్థ చాలాకాలం నుంచి ఉన్నది.** మానవజాతికి మార్గదర్శనం చేస్తూ, వారి యొక్క మరియు పృథ్వి యొక్క గమ్యాన్ని సరిచేస్తూ ప్రపంచ పరిణామ క్రమానికి అనుగుణంగా పరిపాలించేటటువంటి ఈ పరంపరలో, దానికి తగిన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పొంది పాత్రత సంపాదించుకున్న కొంతమంది మానవులు కూడా ఈ పృథ్వీగ్రహ పరిపాలనా వ్యవస్థలో (planetary Hierarchy) స్థానాన్ని పొందగలిగారు. వారి పరిపాలన వ్యవస్థలో ఉన్న బాధ్యతలు మరియు స్థాయి, వారి పేరులు మానవజాతికి ఇవ్వబడ్డాయి. **వీరు ఎంత కష్టపడి ఎంతెంత త్యాగాలు చేసి ఆ స్థాయికి ఎదిగారో మానవజాతికి చెప్పినా ఎప్పటికి అర్థంకాదు.** పరమగురువుల పరంపర (Hierarchy of adepts) గురించి నేను ఇక్కడ చెప్పదలుచుకోలేదు. వివిధ సంస్థల పుస్తకాలలో, వెబ్‌సైట్‌లలో వీరిగురించి కావలసిన సమాచారం నేడు లభిస్తోంది. వీటిని అధ్యయనం చేస్తున్నప్పుడు మాటలు లేక పదాల యొక్క అవధులు మరియు వాటి యొక్క సింబాలిక్ ఇంటర్‌ప్రిటేషన్స్ గుర్తుంచుకోవాలి.

చాలాకాలం క్రిందట అట్లాంటియన్ కాలంలో భౌతిక vital and astral bodies లో సమన్వయం ఏర్పరచటానికి ఒక ముఖ్యమైన, మహత్తరమైన సంక్షోభకాలం వచ్చినట్టె; **ఈనాడు పృథ్వీగ్రహ చరిత్రలో అంత ముఖ్యమైన సంఘటన చోటుచేసుకుంటోంది.** ఆ కాలపు ఔత్సాహికులకు (aspirants ) శిక్షణ ఇవ్వటానికి భక్తియోగం అందివ్వబడినది. పృథ్వి యొక్క పరిపాలన వ్యవస్థలో పాలు పంచుకోవటానికి తగిన అప్పటి పరిస్థితులకు అనుగుణమైన కర్మకాండ (ceremonial ) బొమ్మలు, విగ్రహాలతో కూడిన ఒక సక్రియ పద్ధతి భౌతికజగత్తులో ఎంతవరకు సాధ్యమో అంతవరకు కూర్చబడినది. దానియొక్క అవశేషాలు ఈనాటికి Masonic movements లో చిహ్నములు, సంకేతాలుగా అందజేయబడుచున్నవి.

మానవజాతి యొక్క చేతనత్వములో ఈ అతిగొప్ప విశేషము చిత్రాత్మకంగా (pictorial)అంకితమై ఉన్నది. ఈ త్రివిధ సమన్వయము (physical, vital and astral) బాహ్యాభివ్యక్తి (objective) కి సంబంధించినది. రూపము – సంకేతము, పనిముట్టు – వస్తువు, మందిరము – దాని ఉద్దేశ్యము, కార్యాలయము – దాని బాహ్య అభివ్యక్తి, "బయటకు కనిపించే రూపములోని ఆంతరంగిక చేతన తెల్పబడినది".

**ఆరోజులలో ఈ రహస్య ప్రక్రియలలో** (mysteries) **తమ మొత్తము జీవితాన్ని సంపూర్ణంగా ఈ ఆదర్శాలకు పూర్తిగా అంకితమైనవారికే చెప్పేవారు.** ఒకటి గుర్తుంచుకోవాలి, వారికి సక్రియమైన మనసుగానీ, తెలివితేటలు గానీ అస్సలు ఉండేవి కావు. వారు అధికారాన్ని ఇష్టపడేవారు. వారికి అది అవసరము కూడా. వారు పూజా, ఉపాసనా కర్మకాండల ద్వారా విద్య నేర్చుకునేవారు. బాహ్య దేవాలయాలు, మఠాలలో పదవీ బాధ్యతలు చేపట్టినవారి వెనకాల ఉన్న గొప్ప చేతనత్వాలకి అంకితమయ్యేవారు. మనసు అనేదే ఉండేది కాదు. ఇది గుర్తుంచుకోవాలి. **వ్యక్తిత్వాల ప్రసక్తే ఉండేది కాదు.**

ఈనాడు ప్రపంచం ఇంకొక అతి పెద్ద గొప్ప సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇది నేటి ప్రపంచ పరిస్థితుల గురించి చెప్పటం లేదు. నేను ఈనాడు మానవీయ చేతనత్వం ఎదుర్కొంటున్న సంక్షోభాన్నిగురించి చెబుతున్నాను. **నేడు మనస్సు ఒక**

**సక్రియశక్తిగా ఏర్పడినది.** వ్యక్తిత్వాలు సమన్వయం చెందుతున్నాయి.(personalities are coordinated). మనిషి యొక్క మూడు వ్యక్తిత్వాలు కలయిటం వల్ల పరమ గురువులకి ఇంకొక రూపాన్ని అవక్షేపితము(formation or precipitation ) చేయటానికి తగిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

భౌతికతలంలో, మౌనంగా, నిరంతరము, అత్యంతశక్తివంతమైన స్త్రీ – పురుష సమూహము, ఒక బాహ్యవ్యవస్థ లేకుండా, ఉపాసనా విధివిధానాలు లేకుండా, ఒక బాహ్యస్వరూపం లేకుండా అట్లాంటియన్ కాలంలో గురుపరంపర చేసిన ప్రయత్నాన్ని అధిగమించే క్రియాకలాపాలను చేయుచున్నది. (ఈ ఒక్క వాక్యమే యుగనిర్మాణ సంస్థకు ఆధారము)

వీరు అన్ని దేవాలయాలు, చర్చ్‌లు, అన్ని మసీదులు, అన్ని గురుద్వారాలు, అన్ని సమూహాలను, అన్ని మతాలను, అన్ని సంస్థలను అధిగమించి-- ప్రపంచానికి మార్గదర్శనము చేస్తూ పరిపాలించే ఆత్మగా ఎన్నుకోబడుతూ రూపొందుతారు. వీరు పృథ్వియొక్క నలుమూలల నుంచి సేకరించబడుతున్నారు. కానీ వీరు ఒక గురువు ద్వారా కానీ, పృథ్వీగ్రహాన్ని గమనిస్తున్న పరంపర ద్వారా కానీ ఎన్నుకోబడుట లేదు. వారి చేతనత్వాలు ఈనాడు ఉన్న ఆధ్యాత్మిక ఉద్దేశానికి, ఉత్తుంగతరంగానికి, విశేషస్వరలహరికి స్పందించే విధానాన్నిబట్టి సహజంగానే లక్ష్యం వైపు ఆకర్షితులౌతారు. వీరి స్పందనలు నిస్వార్థముగా సేవాభావముతో కూడివుంటాయి. **ఇటువంటి వ్యక్తులు మెల్లిమెల్లిగా ప్రపంచంలో అనేక రంగాలలో ఉచ్ఛస్థాయికి చేరుకుంటున్నారు. మేమే ప్రపంచాన్ని శాసించాలి, మా ఆలోచనలు, మా సిద్ధాంతాలు, మేము కనిపెట్టినవి గొప్పవి అనే భావనతో కాక వీరు ప్రతి సంఘటనలోనూ భగవంతుని హస్తములను చూస్తూ అన్ని రూపాలలో ఆయన్ని దర్శిస్తూ అన్ని స్వరాలలో ఆయన స్వరాన్ని వింటూ చేతనత్వధార బాహ్య స్వరూపం నుంచి ఎలా ఉద్గారింపబడుతుందో** (radiation) **గమనిస్తారు.** వీరు అన్ని జాతులనుంచి, అన్ని భాషలనుంచి, అన్ని మతాలనుంచి, అన్ని శాస్త్రముల నుంచి, అన్ని దార్శనికత నుంచి ఏకత్రితమవుతున్నారు. వీరి ప్రముఖ లక్షణము– సమన్వయము(synthesis) అందరిని, అన్నిటిని కలుపుగొనుట. (inclusiveness).

మేధాసంపత్తి మరియు బాగా పరిష్కృతమైన మనోభూమి గల వీరికి ఏ జాతి మతము కులము ఉండదు. ఒకే జీవితము వల్ల ఏర్పడిన భ్రాతృత్వమే దీని మతము. (అఖండ మండలాకారము....). **వీరు వారి జీవాత్మ నియంత్రణలో తప్ప ఇతర ఏ గురువుకి, సంస్థకి లొంగరు.** వీరు గాఢంగా ప్రేమించే మానవజాతికి ఏ సమూహం ద్వారా సేవ చేయదలుచుకున్నారో దానికి కట్టుబడివుంటారు. వీరి చుట్టూ ఏవిధమైన గోడలు ఉండవు. విశాలమైన సహనము, చురుకైన సునిశితమైన ఆలోచనాశక్తి, అన్నింటినీ సమన్వయం చేసుకునే sense of proportion కలిగివుంటారు. గురుపరంపర ఎలాగైతే వీరికి నిరంతరము సహాయపడుతువుంటుందో ప్రపంచంలోని వ్యక్తులకు ఎప్పుడు, ఎక్కడ చేయూత నిస్తూ, శిక్షణతోపాటు సహాయపడగలరో చూస్తూ నిరంతరము గమనిస్తూవుంటారు.

**వీరు తమ సమూహ సభ్యులను అన్ని క్షేత్రాలలో గుర్తించి రాజనైతిక, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, ఆర్థిక చేయూతను అందిస్తారు. అదేవిధంగా పరిణామక్రమంలో తమకంటే ముందు ఉన్నవారిని గుర్తించి వారివద్ద శిష్యరికం చేసి, వారు ఇతరులకి ఏమి అందచేయదలుచుకున్నారో వారివద్ద నేర్చుకుంటారు.**

ఈ నవయుగ సూత్రధారుడి యొక్క గతము– వర్తమానము, సూచనప్రాయముగా భవిష్యత్తు తెలుపుతోంది. అటువంటి ఒక సమూహము తయారవుతోంది అన్నది నిజమే. రాబోయే దశాబ్దాలలో ఇది వేగము పుంజుకోవటము తథ్యమే. చాలా శాంతముగా సూక్ష్మముగా దీని ఉనికి అనుభవంలోకి తెచ్చుకోవచ్చు. కానీ దీని ప్రభావము చేతనత్వము మీదే కనిపిస్తుంది.

గతము నించి తెలుసుకుందాము. సుమారు **1400 ఎ.డిలో** గురుపరంపర ఒక క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. **ఆధ్యాత్మిక సత్యాలను వెల్లడి చేసే రెండవ కిరణశక్తిధారల వల్ల సత్యము సంపూర్ణముగా బహిర్గతము గావింపబడినది.** ప్రథమ కిరణ శక్తిధారలు ప్రపంచ దేశాలలో ప్రభుత్వాలలో తీవ్ర వేర్పాటు ధోరణలు ఏర్పరచటమేకాక ఆలోచనా విధానములో కూడా నియంతృత్వధోరణి (crystallization) ఏర్పరచాయి. తరతరాలుగా వస్తున్న ఈ ధోరణి ఇప్పుడూ కొనసాగుతోంది.

ఇంకొక 100 సంవత్సరాలపాటు పరిస్థితిని గమనించాక పరమ గురువులు **1500 ఎ.డిలో అన్ని శాఖల యొక్క ఒక కూటమిని పిలిచారు. వారి ప్రధాన ఉద్దేశ్యము ఆలోచనలలో సమన్వయము, విశ్వఏకీకరణ.** తద్వారా ఈ విశ్వాన్ని సృష్టించిన జీవనదేవత యొక్క లక్ష్యాన్ని సాధించటం. ప్రపంచ ఆలోచనాతలము ఏకీకరణ చెందినప్పుడు బాహ్య ప్రపంచములో సమన్వయము

సహజంగానే జరిగిపోతుంది.(హమ్ బదలేంగే యుగ్ బదలేగా)

**పరమ గురువులు దీర్ఘకాలిక చక్రీయ కాలపరిధిలో ఆలోచిస్తారు. పరిణామక్రమములో ముందుకు ఎలా తీసుకువెళ్ళాలన్నదే వారి ఏకైక లక్ష్యము.** ఈ కూటమిలో వాళ్ళు మూడు ముఖ్యమైన పనులు చేశారు.

1. దైవీప్రణాళికను ఎంత విస్తృత కాలపరిధిలో చూడగలరో, చూసి వారి మనస్సులో ఉన్న లక్ష్యాన్ని తిరిగి స్పష్టంగా ముద్రించుకొనుటము.

2. ఆ ప్రణాళికకు అనుగుణ్యంగా ప్రకృతిలో ఉన్న మరియు రాబోయే శక్తిధారలను వాటి ప్రభావాలను గుర్తించడము.

3 స్త్రీ పురుషలను ముఖ్యంగా ఔత్సాహికలకు, శిష్యులకు, దీక్షితలకు ప్రణాళికకు అణుగుణ్యంగా శిక్షణ ఇచ్చి రాబోయే శతాబ్దాలలో తన కార్యక్రమాలకు సహకరించేవారిగా శిక్షణ ఇవ్వడం.

**ఔత్సాహికలతో పరమగురువులకి రెండు సమస్యలు వచ్చి పడ్డాయి........**

1) వారి, అనుభవమున్న శిష్యులకు కూడా **చేతనత్వపుకొనసాగింపు లేకపోవుట.** ఈ లోపము ఇప్పుడు దీక్షితలలో కూడా కనిపిస్తుంది. జాగ్రత, స్వప్న, సుషుప్తి స్థాయిలను అధిగమించి నిరంతరమూ తురీయస్థాయిలో ఉండడము. దీనికొరకు కర్మ సిద్ధాంతము గురించి పూర్తి అవగాహన కావాలి. **శిష్యులు- గురుపరంపరలోని సమూహాన్ని తన నిజమైన కుటుంబంగా భావించి అక్కడ కర్మపరిపాకం**(Many mansions) **చేసుకోవాలి.**

2) ఆనాటి నుండి నేటివరకు కూడా పరమగురువులు, వాళ్ళ శిష్యుల మనస్సులు, మస్తిష్కములు, చాలా విచిత్రముగా చాలా ఉచ్చస్థాయి సంపర్కాలకు స్పందించలేకపోతున్నాయి. ఆకాలములో ఉన్నట్టె ఈనాడు కూడా శిష్యులకు లక్ష్యాలు, ఆదర్శాలు ఉన్నాయి. మానవజాతికి సేవ చేయాలనే భావము ఉంది, భక్తి ఉంది, అక్కడక్కడ ఒక మోస్తరు మానసిక పరికరములు కూడా ఉన్నాయి. కానీ పరమగురువుల కార్యక్రమాలకు కావలసిన సక్రియమైన తెలివితేటలు మరియు దిగువ స్థాయి సిద్ధులకు ఆకర్షణ లేకుండా, గురుపరంపర స్పందనలకు తక్షణము సక్రమంగా స్పందించే Telepathic sensivity ఏ మాత్రము లేదు. నిజానికి ఈనాటికి గూడా ఈ లోపం చాలా బాధాకరముగా ఉన్నది. Telepathic sensivity ప్రపంచ పరిస్థితులు పరిణామక్రమము వల్ల పెరుగుతున్నప్పటికి సిద్ధుల మీద ఉన్న ఆకర్షణ మరియు విభిన్న తలాలలో ఉన్న విశ్వ గురుపరంపర కార్యకర్తలకీ మధ్య స్పందనలలో తేడాలు తెలుసుకోలేకపోవటము వల్ల గురుప్రణాళికా కార్యక్రమాలకు తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయి.

నువ్వు ఇప్పుడు ఒక ప్రశ్న అడగవచ్చు, అడగాలి కూడా. ఇంతకీ ఈ ప్రణాళిక ఏమిటి? నేను ప్రణాళిక గురించి మాట్లాడుతున్నప్పుడు పరిణామక్రమము గురించి మాట్లాడటము లేదు. లేకపోతే మానవజాతి యొక్క చేతనత్వము గురించి కూడా మాట్లాడటం లేదు. ఇవి రెండు మన పృథ్వీగ్రహానికి అతి సహజమైనవి. కానీ ఇవి సాధనాలే కానీ లక్ష్యము కాదు. ఎలా?

పరమగురువులు ఏ లక్ష్యము కోసము విశ్వపరిణామక్రమాన్ని మానవీయ చేతనత్వ వికాసక్రమాన్ని ఉపయోగించుకుంటున్నారో దానిగురించి ఇలా నిర్వచించవచ్చు. **మానవజాతిలో చేతనత్వ సమన్వయాన్ని సాధిస్తూ** Telepathic interplay (Teaching system) **ద్వారా కాలాన్ని దాటివేయుట. (మహాకాల్-గురువుగారు). తద్వారా మనిషికి అతని పాత గెలుపులు మరియు జ్ఞానములు** (MANY MANSIONS) **అందుబాటులో ఉండుటమే కాక అతని మనోమస్తిష్కముల స్వరూపము అర్థమౌతుంది.** (SUPRA MENTAL DESCENT). **వీటి యొక్క నియంత్రణకర్త అయ్యి అతను సర్వవ్యాపి అవటమేకాక సర్వజ్ఞత్వము ద్వారములు తెరుచుకుంటాయి.**

ఈ ప్రణాళిక వల్ల బ్రహ్మ, విష్ణు, మహేశ స్వరూపమైన గురుచేతనత్వము యే లక్ష్య ప్రాప్తికొరకు శరీరములు ధారణ చేయుటకు ప్రజ్ఞ చూపించినదో దానికొరకు **అవగాహనతో కూడిన సహయోగము** (KINGDOM OF GODS) మానవజాతి ఇవ్వగలదు. నేను ఆ ప్రణాళికను స్పష్టంగా చెప్పగలనని అనుకోవద్దు. మూడవస్థాయి దీక్షితులకి మాత్రమే దీనియొక్క అతి సూక్ష్మ అంశను దర్శించగలిగే స్థాయి వుంటుంది. **దైవీ పరిణామక్రమములో జ్ఞానముతో కూడిన అవగాహనతో నికటభవిష్యత్తులో సాధించవలసిన లక్ష్యాన్ని దర్శించి పరమ గురువులతోపాటు కలిసి పనిచేయగలిగే సామర్థ్యము ప్రతి ఔత్సాహికుడు, శిష్యుడు సాధించవచ్చు. దీనినే మీరు మానవజాతికి లక్ష్యంగా అందచేయాలి.** తాత్కాలికశిష్యులు(Probationary disciple)

అయినవాళ్ళుతప్ప (ఎందుకంటే వీరికి లక్ష్యసాధనకు కావలసిన స్థిరత్వము ఉండదు) ప్రతి ఒక్కరు సమాధిస్థితి (Contiuity of consciousness) మరియు అంతర్జ్యోతి జాగరణ (Awakening that inlight) కొరకు ప్రయత్నించవచ్చు. (జీవన దేవతా సాధన అను పుస్తకమును చదవాలి.)

గత 400 సంవత్సరాల నుంచి ఈ శిక్షణ ఇవ్వటానికే పరమగురువులు ఓపికగా ప్రయత్నిస్తున్నారు అన్నది, వాళ్ళు మెల్లగా ఆచి, తూచి ఏవిధమైన తొందరపాటు లేకుండా తమ లక్ష్యప్రాప్తి కొరకు ప్రయత్నిస్తున్నారు. కానీ మానవజాతికి ఒక విశిష్టమైన రహస్యాన్ని నేను చెప్పదలుచుకున్నాను. ఎంత చెప్పినా **పరమగురువులకు కూడా ఒక కాలావధి ఉన్నది. ఇది చక్రీయగమన నియమము** (Law of cycles) **మీద ఆధారపడి ఉన్నది.** ఇక్కడ ముఖ్యంగా ఒక అవకాశం ప్రకృతిలో ఏర్పడే కాలవ్యవధి గురించి తెలుపుతుంది.(యుగసంధి) (యుగ పరివర్తన కైసే ఔర్ కబ్? వాల్యుమ్ 27) (సూక్ష్మీకరణ వాల్యుమ్ 28,29.) ఈనాడు ప్రకృతిలో ప్రవహిస్తున్న శక్తిధారలు (Forces) ప్రభావాలు (Influences), ఊర్జలు (energies) ఒక విశిష్టమైన అవకాశాన్ని మానవజాతికి లభింపజేస్తున్నాయి, ఈ అవకాశాన్నే పరమగురువులు ఉపయోగించదలుచుకున్నారు.

నేను చెప్తున్న కూటమిలో మానవజాతికి సేవ చేయదలుచుకున్న పరమగురువులు భవిష్యత్తులో రాబోయే కుంభయుగము, దాని యొక్క విశిష్టఊర్జలు, దాని యొక్క అద్భుత అవకాశములు గుర్తించారు. **సుమారు 2500 సంవత్సరాలపాటు ఉండే ఈ కుంభయుగ అవకాశాలకు మానవజాతిని తయారుచేయగలిగితే వైజ్ఞానిక సౌభ్రాతృత్వము ఏర్పడుతుంది.** (Scientific brotherhood). దీనికొరకు ఆ కూటమిలో రెండు ప్రయత్నాలు చేయదలుచుకున్నారు.

1) మానవజాతి చేతనత్వమును మనోమయతలానికి తీసుకువెళ్ళాలి. దీనికొరకు చేతనత్వము విశాలపరుచుటయే కాక భావావేశాలను (Emotions), అనుభూతులను (feelings) విస్తృతపరుచుటయేకాక వారి **ప్రజ్ఞ** (intellect) **పరిధి కూడా పెంచాలి.**

**2)** అవరోధాల గోడలను కూల్చివేయుట అవసరము. ఎందువల్లనంటే రాబోయే కాలములో ఒక చక్రీయగమనం తర్వాత ఇంకో చక్రీయగమనంలో వ్యక్తి మెల్లిమెల్లిగా స్వకేంద్రితుడై తన స్వార్థపూర్తికి అంకిత మౌతాడు అని తెలుసుకుంటాడు. **పై కూటమి నుంచే ఒక విశిష్ట సమూహము, ఒక వివిష్ట సత్యాన్ని దానికి సంబంధించిన జ్ఞానాన్ని ప్రపంచానికి అందచేసే బాధ్యత సమకూర్చుకోమని చెప్పింది.** ఈ సమూహాలు 4 ముఖ్యమైన వాటిగా విభించవచ్చు.

**1) సాంస్కృతిక సమూహము 2) రాజనైతిక సమూహము 3) ఆధ్యాత్మిక సమూహము 4) వైజ్ఞానిక సమూహము**
ఈ నాలుగు సమూహాలే కాక ఇంకొక 3 సమూహాలు ఈనాడు ప్రపంచములో సక్రియంగా ఉన్నాయి. అవి --

**5) దార్శనిక (ఫిలసాఫికల్) 6) మనోవైజ్ఞానిక (సైకలాజికల్) 7) ఆర్థిక (ఫైనాన్షియల్) సమూహాలు.**

ఇక్కడ ధనము అనగా **ఘనీభవించిన ప్రాణశక్తి అని గుర్తుంచుకోవాలి**. అవగాహన కలిగి, ప్రజ్ఞ ఉన్న ప్రపంచచరిత్ర విద్యార్థి ఈ సమూహాలను, ఈ సమూహాలలో అంతర్లీనంగా ఉన్న శక్తిధారలను గుర్తించగలడు మరియు దానికి తగిన వివరణలను ఇస్తు ప్రపంచానికి రచనలను అందజేస్తాడు. వీటివల్ల నేటి ప్రపంచంలో 3 ముఖ్యమైన మార్పులు మనము గమనించగలము.

**1) వార్తా మఱియు రవాణాసౌకర్య వ్యవస్థలో అద్భుతమైన మార్పులు వచ్చాయి.**

**2) సేవాసంస్థల ఆవిర్భావము**(Red cross hospitals **మొదలగునవి).**

**మూడవది అతి ముఖ్యమైనది.**

**3) మొత్తము మానవజాతి రెండు సమూహాలుగా విడిపోవటము.**

అ) **ప్రాచీనత వైపు మొగ్గేవాడు–** Seperative nationalism దేశ సరిహద్దులు, servitude and survile obedience ఆధ్యాత్మికతలో దీనిని religious sectarianism and dependence on authority వీరు ఏవిధమైన మార్పులకు ఒప్పుకోరు.

ఆ) రెండో సమూహము **విశ్వఏకీకరణ వైపు మొగ్గుతుంది.**

మేము దర్శించే ఏకీకరణ ఏ విభాగాన్ని వదిలేయకుండా ప్రతి ఖండము మొత్తము వ్యవస్థకు పోషణ ఇచ్చేదిగా ఉండాలి. ఉదా:- ఒక సరియైన విశ్వప్రణాళికా వ్యవస్థ ప్రతి దేశము యొక్క అభివృద్ధికి ఎలా దోహదపడాలి అంటే ఆ దేశము తన విశిష్ట ఇతర దేశములకు ఇతర దేశములకు సాధ్యము కాని అంతర్రాష్ట్రీయ బాధ్యతను నెరవేర్చగలగాలి. **ఒకే విశ్వధర్మము**

**అనగా అన్ని మతాలు అన్ని యోగాలు ఒకే సత్యానికి విభిన్న మార్గాలుగా, విభిన్న దృక్పధాలుగా ఒకదానికొకటి పోషణ ఇస్తూ ఎలా పనిచేస్తున్నాయో తెలుసు కోగలగాలి.**

**గతమూడు శతాబ్దాలుగా ఒక సమూహం తరువాత వేరొక సమూహము ప్రకటితమై తమ లక్ష్యాన్ని సాధిస్తూవచ్చింది.** ఈనాడు మనము వాటివల్ల లభించిన లాభాలను ఉపయోగించుకుంటున్నాము. ఒకే సమూహంలో ఆవిర్భవించిన మహనీయుల సంఖ్య చాలా ఎక్కువ కాని వారి పేర్లు, ముఖ్యం కాదు, వారి క్రియాకలాపాలు విభిన్న సమూహాలకు వారు అందచేసిన జ్ఞానము ముఖ్యము. ఈ దృష్ట్యా వైజ్ఞానిక సమూహము చాలా ముందంజ వేసింది. ఎందుకంటే వారిలో స్వార్థపూరిత ప్రతిస్పందనలు లేవు. అనవసరమైన గ్రూపిజము లేదు. ఈ విషయము ఆధ్యాత్మికత –రాజనైతిక సమూహాలకు చెప్పలేదు. ఈ సమూహాలలోని ప్రతివ్యక్తి తమ అంతరాత్మల ద్వారా లేదా జీవాత్మల ద్వారా ప్రతి అడుగునా మార్గదర్శనము పొందారు. వీరి భౌతిక చేతనత్వానికి తెలియకపోయినా వీరి జీవాత్మ లన్ని గురు పరంపరతో సంబంధము కలిగివున్నవే. ఇక్కడ ఒక విషయము గుర్తుంచుకోండి. ఎక్కడాకూడా పరాజయము ఎవరూ పొందలేదు. జీవాత్మ మార్గదర్శనంలో పనిచేసిన ప్రతివొక్కరు వారి వారి క్షేత్రములో ఎప్పుడు కూడ పరాజయము పొందలేదు. కాని వారి ననుసరించేవారు వారు అనుకున్నట్లు చేయలేదు. వారి ప్రేరణకు ప్రతిస్పందించినవారు వారి లక్ష్యమును పూర్తిగ విస్మరించినారని కూడ బైట అందరికి తెలిసిన సత్యమే. కాని సమూహంయొక్క ప్రారంభిక దినాలలో లక్ష్యదిశలో కొన్ని అడుగులైనా పడ్డాయి అన్నది సత్యమే. దీనిబట్టి నిరాశపడవలసిన అవసరము లేదు అన్నదే కాక అంతరాత్మ మార్గదర్శనములో చేసే పనులు ఎంత శక్తివంతమైనవో తెలుస్తుంది.

పైన చెప్పిన దార్శనిక, మనోవైజ్ఞానిక, ఆర్థిక సమూహాలలో దార్శనిక సమూహము ప్రజాభిప్రాయాన్ని క్రమక్రమంగా మార్చివేస్తుంది. విదేశి ఆలోచనలతో భారతీయ ఆలోచనలు క్రొత్త రూపాన్ని దాలుస్తున్నాయి. విశ్లేషణ, పరస్పర సంబంధముల అన్వేషణ మరియు సమన్వయంవలన వ్యక్తి యొక్క ఆలోచనాశక్తి అభివృద్ధి అవటమే కాక అతని సరూపామనస్సు, అరూపామనస్సుని చేరుకుంటోంది. సాటి మానవుడితో మరియు అంతర్వాణితో దైవీజీవిత విధానానికి సంబంధము ఏర్పడుతోంది. 1500 సంవత్సరాల ఆర్థిక మనోవైజ్ఞానిక దార్శనిక సమూహాలలో ఈనాటివరకు వున్న ఆలోచనాశక్తిధారను గుర్తించాలి. మొట్టమొదటి శక్తిధార భౌతికజగత్తును స్పృశించినప్పుడు అది మంచిచేయవచ్చు, చేడుచేయవచ్చు. భౌతిక స్వరూపమునకు ప్రాముఖ్యత ఇవ్వకుండా ఆలోచనకే ప్రాముఖ్యత ఇచ్చినప్పుడు అది మంచే చేస్తుంది. కాని కాల ప్రభావంతో ఆ ఆలోచనాశక్తి పదార్థము మీద తన ప్రభావము చూపించిన తరువాత తక్కువ సామర్థ్యము కల మనస్సులు ఆరకమైన శక్తికి స్పందించినప్పుడు చెడు ఫలితాలు కలుగవచ్చును. ఈ చెడు ఫలితాలు స్వార్థముగా, వేర్పాటుధోరణిగా, గర్వముగా రూపొంది ప్రపంచానికి హాని కలుగజేస్తాయి.

సుమారు 1910 ప్రాంతంలో ఒక అతి ముఖ్యమైన గొప్ప నిర్ణయము చేశారు. అది ఏమిటనగా ఈనాడున్న అన్ని సమూహాల నుంచి కొన్ని విశిష్ట ఆత్మలను ఎన్నుకొని ఒక క్రొత్త సమూహాన్ని ప్రారంభించటము. ఈ సమూహం యొక్క లక్ష్యము ఏమిటనగా ః

**1) గురుపరంపర బాహ్య ప్రకటీకరణ:**

**ఈ సమూహంలో వ్యక్తులు భౌతికశరీరధారు లైనా, తమ ఆత్మ- బుద్ధి - మనస్సు అనే త్రిపుటితో నిరంతరము సంబంధము కలిగివుండాలి. అంతేకాక వీళ్ళు ఏవిధమైన గుర్తింపు అర్హత లేకుండా లోలోపల నుండే పని చేయగలగాలి. పరమగురువుల వలెనె తెరవెనకాతల నుండే పనిచేయాలి. అంతేకాక వీరికి బాహ్యజగత్తులో ఉన్న మానవజాతి కాక ఆలోచనలు, వారిని నియంత్రించే పరిస్థితుల గురించి స్పష్టమైన అవగాహన ఉండాలి. ఈ సమూహానికి ఒక ముఖ్య కార్యాలయము కాని, ఒక వ్యవస్థ కాని ఉండదు. ప్రచారము ఉండదు, పేరు ఉండదు. వీరు శబ్దము లేక పదము యొక్క అత్యంత అనుకూలతతో పనిచేసే సేవకులు మాత్రమే. వీరు తమ జివాత్మ లేక తమ సమూహము యొక్క అవసరాన్ని గుర్తించి సేవలు అందిస్తారు. వీరి యొక్క ఈ లక్షణాలతోనె ప్రపంచ సమూహంలోని ఇతరులు గుర్తిస్తారు. ఈ సమూహంలో పనిచేసే వ్యక్తుల పేర్లు పరమగురువులకే తెలుసు.**

ఈ సమూహములో పనిచేయుటకు మూడు ముఖ్యమైన లక్షణాలు ఉండాలి.

1) జీవాత్మ, మనస్సు, మెదడు సక్రియమై ఉండాలి.

2) మెదడు రెండు దిశలలో సక్రియమై ఉండాలి.

ఒకటి జీవాత్మల ప్రపంచంలో, రెండు భౌతికజగత్తులో అంటే ఈ మానవలోకంలో సక్రియమై ఉండాలి.

3) సమన్వయ లేక రూపరహిత ఆలోచనలు చేసే సామర్థ్యము కలిగివుండాలి. దీనివల్ల మృత్యువు తరువాత కూడా జీవితాన్ని కొనసాగించగలుగుతాడు.

ఇదివరకు సమూహాలలో ఒకే కిరణానికి ప్రాముఖ్యత ఉండేది. కానీ ఇప్పుడు ఏర్పడే నవయుగ సూత్రధారుల సమూహములో అన్ని కిరణాలవాళ్ళు ఉన్నారు. ఈ సమూహము యొక్క అతి ముఖ్య లక్షణము ఏమిటంటే వీరు జీవాత్మ (సోల్) ఉన్నది అనే ఎరుక కలిగి ఉంటారు. క్రమక్రమముగా వీరు జీవాత్మతో సంబంధము పెట్టుకునే ప్రయత్నం చేస్తారు. వీరి దృష్టిలో మనస్సు, కోరికలు, శరీరము– మానవీయ సంబంధములు ఏర్పరచుకొనుటకు పరికరములు మాత్రమే. **జీవాత్మ నిర్దేశ్యములో ఈ పరికరములను ఉపయోగించుకుని పరిణామక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళవచ్చును. అందువల్ల వీళ్ళు వారి వ్యక్తిత్వము ద్వారా పనిచేస్తున్న సక్రియ జీవాత్మలు.** అంతేతప్ప అడపాదడపా జీవాత్మ ద్వారా ప్రేరితమైన వ్యక్తిత్వాలు కాదు. **ఈ నవయుగ సూత్రధారి పరిపూర్ణత చెందిన వ్యక్తి కావాలి. చేతిలోకి ఏ పనితీసుకున్నా సమర్థవంతముగా నిర్వర్తించగలడు.** కానీ వీరి ఆధారభూతమైన స్పందన ముఖ్యముగా భౌతికతలము కంటే ఆలోచనా తలంలో ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వీరు నిజమైన కుంభయుగ వ్యక్తిత్వాలు. వీరు విశ్వజనీన ఆలోచనలు కలిగుండటయే కాక చాలా సున్నితమనస్కులుగా ఉంటారు. **వీరి ఆలోచనా దృక్పథము చాలా వ్యవస్థీకృతమై ఉంటుంది. వీరి కోరికలు ఉచ్ఛ ఆధ్యాత్మిక స్పందనలకు లోబడి ఉంటాయి. వీరికి చాలాశక్తివంతమైన నియంత్రణలో ఉన్న సూక్ష్మశరీరము (ఈథరిక్ శరీరము) ఉంటుంది.** వీరికి శరీరము ఆరోగ్యవంతముగా ఉంటుంది కానీ సాధారణ భాషలో వాడే ఆరోగ్యము కాదు. వీరికి వారి హద్దులు పూర్తిగా తెలుసు. వీరి ఆలోచనా జీవితము ప్రతిదినము ఆ సమూహములో ఉన్న ప్రతి వ్యక్తితో **ఉచ్ఛ రహస్యమయ తలములో** రోజు కలుసుకుంటూనే వుంటుంది. వారు సహజముగానే సంస్కరించబడిన మఱియు విస్తృతంగా చదివినవారు. ( They are cultured and widely read.) జాతి, మత, దేశ బంధనాలకు అతీతముగా ప్రజాభిప్రాయమును ఏకీకరణ వైపు మార్చగలిగే, వ్యవస్థీకృతము చేయగలిగే సామర్థ్యము కలిగివుంటారు. **ప్రస్తుతము గురుపరంపర ద్వారా స్వీకరిండబడిన 400 మంది శిష్యులలో కేవలము 156 మందే ఈవిధమైన ఆలోచనలు కలిగివున్నారు.** వీరు మెల్లిమెల్లిగా నవయుగ సూత్రధారులను తయారుచేస్తున్నారు. రాబోయే 25 సంవత్సరాలు, వారి ప్రభావము ఒక శక్తివంతమైన జీవాత్మల సమూహము. అవసరమైన మాటలను మాట్లాడగలిగితే ఏకీకరణ దిశ వైపు తీవ్రమైన స్పందనలు కలుగచేసే ఈ సమూహంలో ఉన్నటువంటి వ్యక్తులను కలపగలుగుతే రాజనైతిక మార్పు జరుగవచ్చును.(ఉదా॥ 1917+25 =1942లో అనగా 5 సంవత్సరములు సాగిన క్విట్ ఇండియా వుద్యమం). అందువల్ల ఈ సందేశము మీరు ఎక్కడున్నా ఏ పని చేస్తున్నా మీ మనసులో ఉండాలి. ఇంతకీ మీరేమి చేయాలి?

1) **మీరు అవగాహనతో పనిచేయుటే కాక దీని కొరకు పనిచేయగలిగే వ్యక్తులను గుర్తించి వారిని కలుపుకోవాలి.** ప్రపంచములోని విభిన్న సమూహాల నేతలు ఏమి చేస్తున్నారో తెలుసుకోవాలి. పరమగురువుల ఈ లక్ష్యానికి వారు ఎలా స్పందిస్తున్నారో తెలుసుకోండి. వారు వ్యక్తిత్వాలకు ప్రాముఖ్యత ఇస్తున్నా లేక వ్యక్తిగత మహత్వకాంక్షలకు ప్రాముఖ్యత ఇస్తున్నా లేక ఆధ్యాత్మిక లక్ష్యము వారికి ప్రజల్ని ఆకట్టుకునే ఒక విధానముగా అనిపిస్తే వారిని వదిలెయ్యి. కానీ (Preserving silence) మౌనముగా కాలము, న్యాయము వారిని దోవలోకి తెచ్చేంతవరకూ వేచివుండుము.

2) **నీతో కలిసేవాళ్లని, నీతో సంబంధము ఉన్నవాళ్ళతో అనుకూలముగా స్పందించటము నేర్చుకో (నీవు అనగా నీ జీవాత్మ ఏ సమూహానికి చెందినదో అని).** దీనికి గురుపరంపర సహాయము చేస్తుంది. ఈ సమూహము కచ్చితముగా నీ చుట్టు ఏర్పడుతుంది. నీవు చేయవలసిన పని ఒక్కటే. దృఢ నిర్ణయముతో పనిచేయుట, ఏకీకరణ రాగమును నిరంతరము ఆలపించుట. ఈ ఆలాపన ఎలా ఉండాలంటే నీ లక్ష్యము గురించి కానీ, స్వార్థరహిత సక్రియత గురించి కానీ ఏవిధమైన అనుమానాలూ ఉండేలా ఉండకూడదు. ఈ 156 మందిలో ఎవరైతే నవయుగ సూత్రధారుల సమూహానికి కేంద్ర బిందువులుగా పనిచేస్తున్నారో వారు నీకు తెలిసేవుంటారు. **కానీ వారు నీ క్షేత్రములో పనిచేస్తు ఉండకపోవచ్చు. ఈ కేంద్రబిందువులు ఎవరిద్వారా అయితే పరమగురువుల పని చేయదల్చుకున్నారో** Telepathical **గా కలిసివుండాలి. బాహ్యజగత్తులో వారు పరిపూర్ణ అవగాహనతో**

**పనిచేయ్యాలి. ఎవరి పనికి అడ్డుతగలకూడదు. ప్రతీ కార్యకర్తకి తన సమూహానికి తను ఎలా నేర్పదల్చుకున్నాడో నేర్పే స్వాతంత్ర్యము ఉండాలి.** వాడిన పదజాలము, ఉపయోగించుకునే విధానాలు, ఏ దిశలో వెళ్తారు? ఏ సత్యాలను నేర్పుతారు? జీవితములో ఎలాంటి క్రమశిక్షణ నేర్పదల్చుకున్నారు? అనే విషయాల మీద పనిచేస్తున్న ప్రతి శిష్యునకు స్వాతంత్ర్యము ఉండాలి. నవయుగ సూత్రధారులందరికి ఉండే కొన్ని సామాన్య లక్షణాలు – **1) వారు ఏవిధమైనటువంటి నియమాలను ఇతరులకు రుద్దరు. 2) ఒక సంస్థాగతమైన సిద్ధాంతాన్ని కాని అధికారాన్నిగానీ నెత్తిన రుద్దరు.**

**వీరికి వ్యక్తిగతమైన అధికారాన్ని పెంచుకోవాలనికానీ, సంప్రదాయానుసారంగా వస్తున్న పారంపరిక అధికారాన్ని కానీ ఒప్పుకోరు.** అది ఆధ్యాత్మిక మైనది కావచ్చు, వైజ్ఞానిక మైనది, సాంస్కృతిక మైనది కావచ్చు లేక ఇతర ఏ రూపములో అయినా నెత్తిన రుద్దబడే సత్యము కావచ్చు. ఏవిధముగా పనిచెయ్యాలి? అని నిర్ణయించుకొనుటకు ప్రతివొక్కరికీ సమూహములో స్వాతంత్ర్యము ఉన్నది. **వారితో కలిసి సహకరించేవారికీ ఏవిధమైన క్రమశిక్షణ ఉండదు. సమూహములో ఉన్న ఏ వ్యక్తి అయినా నాయకుడు అయినా తన పరిధిలో పనిచేసేవారికి - ఎలా జీవించాలి? ఎలా పనిచెయ్యాలి? ఎలా ధ్యానము చేయాలి? ఎలా తినాలి? అనే నియమాలు చెప్పకూడదు. ఎందువల్ల నంటే ఈ సమూహములోని ప్రతి వ్యక్తి జీవాత్మ స్థాయిలో పనిచేస్తున్నాడు తప్ప అతని వ్యక్తిగత జీవితము, వాటి వివరాలు అనవసరము.**

<u>అందువల్ల నేను చెప్పిందే చెయ్యమని అడిగితే నా యొక్క ఆ కోరిక మిమ్ములను, మీలాగే ఏమి చేయమంటారు అని అడిగే వారితో పాటు నేను కూడా ఆ సమూహం నుంచి బయటకు వెళ్ళవలసి వస్తుంది.</u>

అందువల్ల సమూహములో ఉన్న ఏ వ్యక్తికి కూడా ఎట్టిపరిస్థితులలోనూ ఆహార విషయంలోగాని, బ్రహ్మచర్యము, కాలము–ఋతువుల (ట్రైమ్‌సెన్స్) గురించికానీ కచ్చితముగా ఇలాగే ఉండాలి అనే నియమము చెప్పవద్దు. **ఎందువల్లనంటే ఈ నియమాల వల్ల వారి దృష్టి క్రొత్తగా నేర్పబడుతున్న, పవిత్రమైన జీవితవిధానమును మరియు ఆశ్చర్యజనకమైన జీవాత్మ వలే జీవించే విధానమును నేర్చుకోలేరు.**

**జీవాత్మతో సంపర్కం వస్తే యమనియమాలు సహజముగానే ఏర్పడుతాయి.** నూతన ఔత్సాహికులకు రెండు నియమాలు పాటించమని స్పష్టముగా చెప్పాలి. అతను సృజనాత్మకమైన క్రియాకలాపాలమీదే దృష్టి ఉంచాలి. అతని పాత జీవితవిధానాలను పడగొట్టకూడదు. అంతేకాక అతను అనవసరమైనవాటిని పడగొట్టడానికి తన కాలాన్ని దుర్వినియోగము చేయకుండా భగవంతుని నూతన దేవాలయాన్ని నిర్మించటానికి ప్రయత్నించాలి. అందువల్ల ఎట్టిపరిస్థితులలోనూ **అతని వ్యాఖ్యలలో దీనికి నేను వ్యతిరేకిని, నేను దీనికి ఒప్పుకుంటున్నాను అనే మాటలు రాకూడదు.**

ఇక ఈ సమూహము యొక్క భవిష్యత్తు : ఈ సమూహము యొక్క భవిష్యత్తు రెండింటి మీద ఆధారపడివుంటుంది. 1) ప్రతి దేశములో అక్కడక్కడ వ్యక్తిగతముగా పనిచేస్తున్న శిష్యులు ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాలి. ఆ తరువాత పరస్పరము వీరు Telepathic rapport సాధించాలి. రాబోయే 30 సంవత్సరాలు అనగా 1960 లోపల ఈ సమూహము ఎంతో దగ్గరగా సంబంధము ఏర్పరచుకుంటుంది. **అంటే వీరు ప్రతిదినము ఒక నిర్ణయించుకున్న కాలములో రహస్య స్థలములో ప్రతిదినము కలుసుకుంటారు. ఇది ఎప్పుడు సంభవము అవుతుంది అంటే జీవాత్మ, మనస్సు, మెదడు ఏకీకరణ చెందినప్పుడు సంభవము అవుతుంది.** ఈనాడు అనేక జీవాత్మలు వారి మనస్సు కలిసి పనిచెయ్యగలుగుతున్నాయి కానీ వారి భౌతిక మస్తిష్కము దీనికి స్పందించటము లేదు. మస్తిష్కము యొక్క పనితీరును సవరించుకోవటంలోనే దీనికి సమాధానమున్నది. దీనికొరకు సాధకుడు చెయ్యవలసిన కొన్ని క్రియాకలాపాలు ఉన్నాయి.

1. ఆజ్ఞాచక్ర జాగరణ

2. జాగృతమైన ఆజ్ఞాచక్రమును సహస్రారచక్ర నియంత్రణలోకి తీసుకునివచ్చుట. తద్వారా ఈ రెండు చక్రాలు ఒకేవిధముగా స్పందించటము మొదలుపెడుతాయి. దీనివల్ల సాధకునిలో 3 రకాలైనటువంటి మార్పులు వస్తాయి.

– జీవాత్మ– మనస్సు –మెదడు మధ్య జాగృతావస్థలోనే సమన్వయము.

– రెండు మస్తిష్కముల్లో ఉన్న చక్రాల మధ్య ఒక అయస్కాంత క్షేత్రము ఏర్పడుట. దీనివలన పీనియల్, పిట్యూటరీ గ్రంథులు ప్రభావిత మౌతాయి.

**– ఈ అయస్కాంతక్షేత్రము యొక్క ప్రభావాన్ని రెండు రకాలుగా గుర్తించవచ్చు :**

**ఒకటి – శిరస్సులో ఒక జ్యోతి వలే, లేక లోపల ఒక మిటిమిట్లుగొలిపే సూర్యుడి వలే గమనించవచ్చు.**

**రెండవది– సంకల్ప శక్తి బహిర్గతమయ్యే కేంద్రముగా గుర్తించవచ్చు.**

**3) దీనివల్ల సాధకునిలో ఒక వినూత్న సామర్థ్యము ఏర్పడుతుంది.**

**– మనస్సుని బాహ్యజగత్తులోనూ ఉపయోగించుకోగలడు లేక అంతర్గతంగా దేవతలతో సంపర్కము పెట్టుకోగలడు.**

– జాగృదావస్థలోనే అతని భౌతిక మెదడు భౌతిక – కామమయతలములో నుండి వచ్చే సమాచారాన్ని సరిగ్గా పట్టుకుని నమోదు చేసుకోగలదు.

– మూడు తలాలలో వివేకముతో కూడిన విలక్షణత ఉంటుంది.

ముఖ్యముగా సాధకునకు శక్తిధారల గురించి మరియు తను ఒక Unit of electricity అనేది తెలియాలి.

2) **ప్రపంచంలో నేడు సక్రియముగా ఉన్న శిష్యులందరితోనూ నిరంతరము సంబంధము పెట్టుకొనే సామర్థ్యము ఉండుటే కాక వారి యొక్క బాహ్య, ఆంతరిక జీవితాల గురించి కూడా పరిపూర్ణ జ్ఞానము ఉండాలి.** అది 24 గంటలు ఉండాలి దీనినే చేతనత్వపు కొనసాగింపు అంటాము. ఈవిధముగా వ్యక్తిగత సాధకుడు అభివృద్ధి చెందుతూవుంటే మరి అతను పనిచేస్తున్న సమూహము భవిష్యత్తు ఏమిటి?

1) **వీళ్లు ప్రజాభిప్రాయాన్ని పైన చెప్పిన విధానంగా మలచగలగాలి.** ఈ సమూహము అప్పుడే తన సమూహ కార్యక్రమాలను విస్తరింపజేస్తోంది. అందువల్ల మీలో ఎవరూ కూడా శిష్యులను ఆకర్షించుటకు చేయవలసిన ప్రయత్నాలు ఏమీ చేయనక్కరలేదు. ఎందువల్లనంటే వారు అనేక జన్మల క్రిందటనే ఈ నిర్ణయాలు తీసుకున్నారు (గురుదేవుల ఉద్బోధన – జాగృతాత్మల బాధ్యత అను పుస్తకము చదవాలి). మీలో ప్రతీవొక్కరూ మీరు ఎక్కడున్నారో తెలుసుకోండి. **మీరు జీవాత్మల వలే ఎలా ప్రవర్తించగలరో నిర్ణయించుకోండి.**

మీలో ప్రతివొక్కరూ ఈ నూతనస్థితికి నూతన పనిచేయు విధానాన్ని (Subjective method) ఆత్మ వలే జీవించటానికి ఒప్పుకుంటున్నారా? లేదా? అనేది నిర్ణయించుకోండి. శాశ్వతంగా మీరు పాత బాహ్య మహత్వకాంక్షల క్రియాకలాపాలకు, ఒక వ్యవస్థను నిర్మించి దానికి ప్రాణం పోయటానికి ఇష్టపడతారా? లేదా? అనేది నిర్ణయించుకోండి. దాని ఆవశ్యకత ఇప్పటికీ చాలా ఎక్కువ ఉన్నది అన్నది మర్చిపోవద్దు. ఇంకా క్రొత్త యుగము రాలేదు. పసికూనలు రక్షణ లేకుండా క్రొత్త శక్తిధారలకు గురికాకూడదు. వాళ్లకి అవసరమైన నర్సరీ వాళ్లకి లభించాలి.

నూతన క్రియాకలాపాలు నీకు రుచిస్తే నీ వ్యక్తిత్వాన్ని పూర్తిగా నియంత్రణలో ఉంచుకో. ధ్యానము నీ జీవనవిధానములో అతి ముఖ్య అంగంగా ఉండాలి. అంతర్జగత్తులో sensitivity ని develop చేసుకోవాలి, ఆవశ్యకమైన ప్రతి బాహ్య క్రియాకలాపాలలోనుండి బయటకు జరగాలి. పూర్తిగా అంతర్జగత్తులో మునిగిపోవడం లేక బాహ్య సంస్థను స్థాపించటానికి అతి ఉత్సుకత చూపకూడదు. ఒక విషయము నీకు నిరంతరము గుర్తువుండాలి. **తాంత్రిక ధ్యాన పద్ధతిని అవలంబించే జీవితములో బాహ్య పరిస్థితులు వాటంతట అవే మారుతాయి. బాహ్య క్రియాకలాపాలు చేపట్టవలసిన అవసరము లేదు.**

అడపాదడపా అక్కడక్కడ ఈ క్రొత్త రాగానికి స్పందించే సభ్యులు గల సమూహాలు ఏర్పడతాయి. ఇవన్ని కలసి ఒక ప్రపంచ సమూహముగా మారే ప్రక్రియను ఒకరు లేక అంతకంటే ఎక్కువ సక్రియ శిష్యుల ద్వారా చేపట్టబడుతుంది. కానీ ఇది ఒక సంస్థగా ఎదగదు. **అక్కడొకరు, ఇక్కడొకరూ ఈ నూతన దృష్టికోణానికి స్పందిస్తారు లేక ఈ నూతనయుగ పనిలో పాలుపంచుకోటానికి జన్మిస్తారు. క్రమక్రముగా ఈ చిన్న చిన్న సమూహాలు ఒకరినొకరు తెలుసుకుని నిశ్చిత కాల, జాగాలలో కలుసుకుంటూవుంటారు.** వీరు ఒకే సమూహానికి చెందినవారు అని ఎలా తెలుసుకుంటారు? వీరు పరస్పరము ఒకరి కొకరు ఎదుటివారి భాషను, పదాలను, సంకేతాలను అవగాహన చేసుకోటానికి ప్రయత్నిస్తారు. **వీరు పేర్లకి అలంకరించే పదాలకీ (Posts) ప్రాముఖ్యత ఇవ్వరు. అవసరాలు, ప్రపంచంలో లభించే అవకాశాలతో మానవజాతి చేతనత్వములో తొందర తొందరగా మార్పు తీసుకునిరావటానికి మానవజాతికి ఆధ్యాత్మిక సత్యాలు తెలపటములోనే వాళ్ళకి అభిరుచి ఉంటుంది.** భౌతికతలములోని

పేరుప్రతిష్ఠలకు, వ్యక్తిగత లాభాలకు ఏవిధమైన ప్రాముఖ్యత ఇవ్వరు. రాబోయే రోజులలో ధ్యానము, స్పందనల తీవ్రతలు పెంచటము చాలా అవసరము. **ప్రపంచాన్ని శాసించే నియమాలని తెలపటానికి, పాఠశాలలు తెరవబడతాయి.** రంగులను, శబ్దములను సవ్యముగా ఎలా ఉపయోగించుకోవాలో తెలిపే సంస్థలు ఏర్పడుతాయి. వీటి అన్నిటి లక్ష్యము సేవాభావము కలిగివుండుట. మానవజాతిని ఉద్ధరించడానికి అంకితభావము ముఖ్యముగా ఉంటుంది. రహస్యధ్యానవిధానము మీద వ్రాసిన వుత్తరములలో సూచించబడిన బడులుకూడా క్రమక్రమముగా ఏర్పడతాయి. **ఈ లక్ష్యము కోసమే మీరు ఖర్చుపెట్టె కాలము, ధనము, ప్రేమ, జీవితము ఉపయోగపడాలి.** మీరు మీ సర్వస్వము ప్రభు చరణాలకు అర్పించుకొనే సాహసము సమకూర్చుకోవాలి. నూతనయోగము యొక్క ముఖ్యమైన స్పందన సమన్వయము. దాని యొక్క బాహ్య అభివ్యక్తి Intuitive faculty యొక్క చేతనత్వ అభివృద్ధి, భక్తియోగం మెల్లిమెల్లిగా రాజయోగమునకు మారుతూ యోగము యొక్క సమన్వయంగా రూపుదాల్చుచున్నది. **రాజయోగము అనగా మనస్సు ద్వారా యోగము సిద్ధింపకుండా సమన్వయం ద్వారా యోగము సిద్ధించుట అనవసరము అనిపిస్తుంది.** కానీ మీకు అర్థము కాలేదు. ఇది సంపూర్ణత్వానికి తాదాత్మ్యత చెందే యోగము. పరివర్తన లేక దృష్టి ద్వారా సంయోగము కాదు. It is Union through identification with the WHOLE. ఈ తేడాని అవగాహన చేసుకునే వ్యక్తిత్వాలు రాబోయే జాతిలో ఆవిర్భవిస్తాయి.

1) భగవద్గీత భక్తియోగానికి తాళంచెవి.

2) పతంజలిసూత్రము మనస్సు ద్వారా యోగాన్ని సాధిస్తుంది.

3) GOSPEL కథ Realization ని చిత్రీకరిస్తుంది.

4) కానీ SECRET OF IDENTIFICATION కి తాళము చెవి ఇవ్వబడలేదు. కానీ అది కొద్దిమంది సమస్వయము సాధించే Mystics and knowers custody లో ఉన్నది. దానిని వారు వారి వ్యక్తిగత అనుభూతుల కొలుమిలో రూపొందిస్తున్నారు. **మీరు నన్ను అడుగవచ్చు ఈ విధమైన సమూహాలలో మనిషి ఎందువల్ల చేరలేకపోతున్నాడు అని. నాలుగు కారణాలవల్ల చేరలేకపోతున్నాడు.**

1. సహయోగము లేని వ్యక్తిత్వాలు (Uncoordinated personali). దీనితోపాటు కచ్చితముగా అశిక్షితమనస్సు, బలహీనమైన తెలివితేటలు ఉంటాయి.
2. ఇతరులకంటే నేను వేరు అనే భావము (Sense of separateness )
3. ఒక ఆలోచనావిధానానికే సంబంధించి ఉండుట (POSSESION OF A CREED)
4. గర్వము, మహత్వకాంక్ష

ఎలా చేరవచ్చు? నియమాలు చాలా సులువు. అవి సంఖ్యలో మూడు.

1. అహింస పాటించుట.
2. నీకు ఏదైనా కావాలని ఎప్పుడు కోరుకోకు.
3. అందరిలోను దివ్యత్వాన్ని చూడు.

ఈ మూడు చాలా సులభమైన నియమాలు. కానీ పాటించుటకు అతి క్లిష్టమైనవి. ఈ పరమగురువులకి, సంస్థలకి మధ్య మాలాంటి అధ్యాపకులు ఉన్నారు. వీళ్ళు (intermediaries) మధ్యవర్తులుగా పనిచేస్తారు. ఇక అతి క్లుప్తముగా రెండు రకాల శక్తిధారలు గురించి తెలుపుతాను. ఇవి మళ్ళీ అనేక రకాలైన సమన్వయం చెందే అనేక శక్తిధారలతో నిర్మించబడతాయి. ఇవి ఎంత అభివృద్ధి చెందిన స్థాయిలో ఉన్నాయో అర్థము చేసుకోండి. అంటే దానిగురించి మీకు చెప్పటము వృథాయే! దీనిగురించి వివరించి చెప్పాలంటే అనేక సంపుటాలు వ్రాయవలసి ఉంటుంది. ఈ పుస్తకములో దానిగురించి క్లుప్తముగానే చెప్పగలము. ఈ రెండు శక్తిధారలకు స్పందించగలిగే చేతనత్వాలు Planetary spirit of logos and the planetary entity. వ్యక్తి దీనికి స్పందిస్తాడు ఎందువల్లనంటే అతను Planetary expression లో భాగస్వామి కనుక.

**అనేక వేల సంవత్సరాల క్రిందట ఈనాడు మానవజాతి ఉన్న చేతనత్వస్థితిలో** Planetary spirit **ఉండేది. ఇతని మూలము** (Origin) **మన సౌరవ్యవస్థకు ఆవల నున్నది. అతని జీవితము ఈ గ్రహములో కేంద్రితమై ఉన్నది. అతని చేతనత్వ స్థాయి మన పృథ్వీగ్రహ** Hierarchy **యొక్క అతి ఉచ్చస్థాయిలో ఉన్న గురువుకి కూడా అందదు.** planetary entity and

planetary spirit ఎన్ని రూపాలగా అభివ్యక్తి చెందుతాడో అవి అన్నింటి కలయిక. అంటే planetary entity and planetary physical astral and mental element కి సంబంధించినది. వీటి కలయికే మన పృథ్వీగ్రహము. అది planetary spirit యొక్క life soul ద్వారా మనకి తెలుస్తుంది. planetary entity మన వ్యక్తిత్వాల ద్వారా అందుతుంది. planetary logos nature చాలా శక్తివంతంగా వున్నది కనుక ఈనాడు వ్యక్తి కోరికలకు లొంగిపోతున్నాడు, కానీ రాబోయే రోజులలో planetary soul యొక్క spiritual intution ప్రకృతిలో మెల్లిమెల్లిగా వేగవంతమౌతుంది. అందువల్ల ఒక వైపు కామపూరితమైన కోరికలు తీర్చుకొనుట, కోరికలు తీర్చుకునే నేరప్రవృత్తి మరో వైపు అభివృద్ధి (Wild hunt for pleasure of sex and of the crime incident to satisfying desires on one hand is increasing) చెందుతున్నాయి. నేటి సభ్యత దీనికి దర్పణము పట్టుచున్నది. కానీ సూక్ష్మ దృష్టికలవారు అది తగ్గుమొహము పడుతున్నట్లు గమనించగలరు. అంతేకాక ఇదేకాలములో దీక్ష పొందటానికి ద్వారములు తెరుచుకున్నవి. ఇవి రెండు అవకాశాలు సమానాంతరం గా లభించుచున్నవి. కానీ ఒకదాని శక్తి క్షీణించుచున్నది. రెండవదాని శక్తి పుంజుకొనుచున్నది. ఈవిధంగా మనకి బయటపడు మార్గం లభించుచున్నది. ఈ విధముగా సౌరశక్తులు కూడా రెండు ప్రభావాలను చూపిస్తాయి.

1) Pranic effect : ఇది భౌతిక సూర్యుడు ద్వారా బహిర్గతమవుతున్న సౌరశక్తి (solar force ). ఇది మానవ శరీరములోకి అమాశయము(Spleen) మరియు వెన్నుపూస మీద రెండు Shoulder blades కి మధ్య ఉన్న కేంద్రము నుంచి శరీరములో ప్రవేశిస్తుంది. ఈ కేంద్రము అనాహత, విశుద్ధి చక్రము మధ్య ఉంటుంది. అనాహతచక్రాన్నికి కొంచెం దగ్గరగానే ఉంటుంది. ఇదిఒక శక్తిధార.

2) సూర్యుడి యొక్క హృదయము నుంచి ఆవిర్భవిస్తుంది. ఈ శక్తి ధారలు ఒకటి లేక ఇతర గ్రహముల గుండా ఏడు గొప్ప శక్తిధారలుగా మానవుడి యొక్క ఆత్మలోకి ప్రవేశించి, మనకు చేతనత్వము అనే ఒక విశిష్ట అనుభూతిని కలగజేస్తాయి. ఈ 7 రకాల శక్తులు 7 కిరణాలుగా, 7 రకాల జీవాత్మలుగా పరిణితి చెందుతాయి. ఇక్కడ చేతనత్వము అంతా ఒక్కటే అనే భావనకి ఆధారము లభిస్తుంది. భౌతిక స్వరూపాల 7 రకాల శక్తుల అభిజాతల (Energy impact) వల్ల ఆకాశ పదార్థములో 7 రకాల జీవాత్మలు వాటి అభివ్యక్తి 7 రకాల క్షేత్రాలు 7 రకాల చేతనత్వాలు కిరణాలుగా ఆవిర్భవిస్తాయి.